## పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక

# ప్రాధాన్యత కల్పించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2 నెలల్లో వృద్ధాశ్రమం, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పూర్తి చేయాలి

సుల్తానాబాద్ పట్టణంలో పర్యటించి, పురపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

3



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 16-7-2025
పేజీలు : 9

## భార్య భర్తల పంచాయతీలో

# పరస్పర దాడులు

## ఇద్దరుమృతి. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు





సుల్తానాబాద్, జూలై 15(ప్రజా జ్యోతి): భార్య భర్తల పంచాయతీలో ఇరువర్గాల మధ్య వివాదం పెరిగి ఒకరి నొకరు పరస్పరంకత్తులు , రాడ్లు, కర్రలు, హ్యాండ్ పంచ్లతో ఇరువర్గాలు ఒకరి పై మరొకరు విచక్షణారహితంగా దాడులు జరుపు కోవడంతో ఇద్దరూ మృతి చెందిన సంఘటన మాఫియాను తలపించే విధంగా,సుల్తానాబాద్ లో చోటుచేసుకుంది. మృతుల బంధువుల కథనాల మేరకు,పెద్దపల్లి కి చెందిన మోటం లక్ష్మి, 20 సంవత్సరాల క్రితం ఓదెల మండల కేంద్రానికి చెందిన మోటం మారయ్యను వివాహం చేసుకుంది. లక్ష్మి కి ఇద్దరు కుమార్తెలు రమ్య, మోటం అపర్ణలు ఉన్నారు. వీరిద్దరి భార్యాభర్తల పంచాయతీ గత 5 నెల నెలల నుండి పెండింగ్లో ఉండడంతో, మారయ్య భార్య లక్ష్మి కాపురానికి రాకపోవడంతో, మారయ్య పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఇరువర్గాలము పెద్దమనుషులలో మాట్లాడుకుని తీర్మానం చేసుకుంటామని చెప్పి, మంగళవారం ఇరువర్గాలు సుల్తానాబాద్ మండలం సుగ్గాం పల్లి శివారు హర్యాలీ కిసాన్ బజార్ కు ఎదురుగా ఉన్న ప్లాట్ లలో, పెద్దమనుషులు పంచాయతీ నిర్వహించగా, ఇరు వర్గాల మధ్య వివాదం పెరగడంతో, పెద్ద పెల్లి శాంతినగర్కు,చెందిన పస్తం జంపయ్య వర్గీయులు, పస్తం అమృతమ్మ, పస్తం లక్ష్మణ్, పాచర్ల పాడి నాగరాజు, పాచర్ల పాడి స్వరూప, ముందస్తు పక్క వ్యూహంతో బొలెరో దాచిన కత్తులు రాడ్లు పంచులతో, మారయ్య వర్గంపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో, మోటం మల్లేష్,(27), తండ్రిమోటం సారయ్య,(55) తో పాటు ఐదుగురు కొడుకుల పై దాడి జరిగింది.

మిగతా 2లో...

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు

# శిక్షణా కార్యక్రమం

మిగతా 8లో...





## మావోయిస్టు రాష్ట్ర కమిటీ

# సభ్యుల లొంగుబాటు

నాలుగు దశాబ్దాలపాటు సిపిఐ మావోయిస్టు లో పనిచేసి లొంగిపోయిన

సీనియర్ మావోయిస్టు నాయకులు ఆత్రం లచ్చన్న, ఎస్ సీఎం,చౌదరి ఆంకుభాయి, డీసీఎం

లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తాం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ

మిగతా 6లో...

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ




**జమ్మికుంట, జూలై15(ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉందని. ఎన్నికల బరిలో నిలిచేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని జమ్మికుంట సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేస్తామని అనుగుణంగా క్యాడర్ను సన్నద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేటికీ అర్హులకు పంపిణీ చేయకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్ నిర్మించి పేదలకు పంచకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తుందని అటు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోవడం పేదల పట్ల ఆ పార్టీలకు ఎంత ప్రేమ ఉందో తెలియజేస్తుందని అన్నారు. తక్షణమే జమ్మికుంట మండలంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లో ఇండ్లను పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆ డబుల్ బెడ్ రూమ్లో ఇండ్ల ఆక్రమించుకొని అర్హులైన వారందరికీ సిపిఐ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట, ఇల్లందకుంట సిపిఐ మండల కార్యదర్శిలు గజ్జి ఐలయ్య, మాదారపు రత్నాకర్ నాయకులు బొజ్జం రామ్ రెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్య పాల్గొన్నారు.

# టీచర్ల డెప్యూటేషన్ రద్దు చేయండి

## కలెక్టర్కు తల్లిదండ్రుల వేడుకోలు



**కోనరావుపేట:జూలై. 15(ప్రజా జ్యోతి)** మండలంలోని కనగర్తి ప్రాథమిక పాఠశాల (ఎస్టీకాలనీ)లో ఉపాధ్యాయుల డెప్యూటేషన్ను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు జిల్లాకలెక్టర్, జిల్లా విద్యాధికారిని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీ కాలనీ పాఠశాలలో 23 మంది విద్యార్థులున్నారని. ఇందులో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారులు డెప్యూటేషన్పై వేరే పాఠశాలకు కేటాయించారని అన్నారు. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని వాపోయారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించామని, ఇప్పుడు ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు పంపిస్తే ఎలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బెంద్రపు జ్యోతి, సభ్యులు లత. నవ్య, అంజవ్వ, భార్గవి. లత తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మరెన్నోజన్మదిన వేడుకలు జరుపు కోవాలి

## అభిమాను లు కాంగ్రెస్ పార్టీ నాయకుల అన్నదానం



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 15** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కుస సతీష్ నేదురు రమేష్ బాలే శివప్రసాద్ డిగ్రీ తిరుపతి ఆవుల తిరుపతి చీర ఓదెలు పాలకుర్తి పరశురాములు ఈద పురుషోత్తం రెడ్డి ముసుకు శ్రీనివాస్ ఆవుల తిరుపతి శ్రీకాంత్ రానవేని రవి మూసుకు కొండల రెడ్డి మేడి శంకర్ పాలకుర్తి పరశురాములు గౌడ్ ముష్కే రాజ్ కుమార్ నూనె రాములు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

## రైతు యువజన నాయకుడు నీల పున్నం చందర్



**వీణవంక జులై 15: (ప్రజాజోతి)** తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ఎక్కడ జరిగిందో వివరించాలని వీణవంక మండల కేంద్రానికి చెందిన రైతు నాయకుడు నీల పున్నం చెందర్ అన్నారు.గడిచిన సంవత్సర కాలం నుంచి ఇప్పటివరకు రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటుంది కాంగ్రెస్ పార్టీ, ఇప్పటికి కూడా రుణమాఫీ కాక లబోదిబో అంటున్న రైతులు,ఎవరికి రుణమాఫీ చేశారు.మేము రైతులం కాదా మాకెందుకు రుణమాఫీ చేయలేదు ఇప్పటివరకు మా గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులు ఎవరు కూడా పట్టించుకున్న పాపాన పోలే కొన్ని రోజుల్లో మాకు రుణ మాఫీ కాకుంటే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని వారు పేర్కొన్నారు.రైతు కండ్లల్లో నీళ్లు చూసిన ఏ ప్రభుత్వం బాగుపడలేదు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.

# ఇల్లందకుంటలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు




**జమ్మికుంట, జూలై15( ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తులసీదాసు ఆధ్వర్యంలో ఈ రోజు ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఐ హెచ్ సి ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ... బీపీ షుగర్ టిబి హెచ్ఐవి హెపటైటిస్ బి పరీక్షలు చేసినట్లు తెలిపారు. 30 సంవత్సరాల పైబడ్డ వాళ్లకు బీపీ షుగర్ టెస్టులు చేసి మందులు పూర్తిగా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ నిక్కత్ ఫిర్దోస్ డాక్టర్ కళ్యాణ్ డాక్టర్ హిమజ ఎం ఎల్ హెచ్ పి రోజా సిహెచ్ఓ శ్యామల విజయశ్రీ,బాలశౌరి, శ్రీనివాస్, రోజా రాణి, సునీత, అజీజ్ ఈఎన్ఎంలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్థాయిని మరచి మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## బిఆర్ ఎస్ నాయకులు నీరటి



**గోదావరిఖని , జులై 15 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థాయిని మరచి మాట్లాడు తున్నారని బిఆర్ ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నీరటి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అహంకారంతో కూడిన రాజకీయాలు వద్దనీ స్నేహపూరిత రాజకీయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ హితవు పలికారు.ప్రతిపక్ష పార్టీగా టిఆర్ఎస్ రాజకీయ, విధానపర విమర్శలు మాత్రమే చేయాలని,ఇలా మాజీ మంత్రిని దొంగ అంటూ విమర్శించడం సిగ్గుచేటని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికార పార్టీ నాయకులకు ఇలాంటి సంస్కృతే నేర్పారా అని ప్రశ్నించారు.మంచి వాతావరణంలో రాజకీయాలు నడవాలనే ఉద్దేశంతో తాము హుందాగా మాట్లాడుతున్నామని చెప్పారు.ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు ప్రత్యారోపణలు చేయడం మానుకోవాలని హితవుపలికారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు బొడ్డు రవీందర్,కల్వచర్ల కృష్ణవేణి,గుర్రం పద్మ గౌడ్,ఆరే లక్ష్మీ,బాదే అంజలి,మెతుకు దేవరాజు,నూతి తిరుపతి,బుర్ర వెంకన్న,సట్టు శ్రీనివాస్,చల్లా రవీందర్ రెడ్డి,బొడ్డుపెల్లి శ్రీనివాస్, తిమోతి,రామకృష్ణ పాల్గొన్నారు.

# ఉపాధి కల్పించాలని గ్రామ ప్రజలు నిరాహార దీక్ష



**వీణవంక జులై 15: (ప్రజాజ్యోతి)** వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్ లో ఉపాధి కల్పించాలని కోరుతూ హిమ్మత్ నగర్ గ్రామస్థులు 6 రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కొండపాక మానేరు నుంచి రెండు రీచ్ ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు.కాగా లారీలకు పరదాలు కట్టే పనులు కొండపాక గ్రామస్థులు చేస్తున్నారు.కొండపాక రెవెన్యూ పరిధిలో హిమ్మత్ నగర్ గ్రామం ఉంటుందని, మాకు సైతం పరదాలు కట్టి ఉపాధి పొందే పనులలో అవకాశం కల్పించాలని గత కొద్ది రోజులుగా ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు.ఈ క్రమంలో ఎవరు స్పందించడం లేదని, గ్రామస్థులు గ్రామ పంచాయతి కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని,లేనిచో అమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కారణంగా మనస్థాపం విశ్రాంతి కార్మికుడి ఆత్మహత్య



**రామగిరి, జూలై 15 (ప్రజాజ్యోతి)** :రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామానికి చెందిన బూర్ల కొమరయ్య (62) అనే విశ్రాంతి సింగరేణి కార్మికుడు మంగళవారం తన వరి పొలంలో ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవల కాలంలో మద్యం సేవించే అలవాటు పెరిగిందని, దీనిపై భార్య కొమరమ్మ మందలించగా తీవ్ర మనస్తాపానికి గురైన కొమరయ్య ఈ దారుణానికి ఒడిగట్టినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్నట్లు రామగిరి ఎస్సై టీ.శ్రీనివాస్ పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## భార్య భర్తల పంచాయతీలో పరస్పర దాడులు

**ఇద్దరుమృతి. మరోఇద్దరికీ తీవ్ర గాయాలు**





**సుల్తానాబాద్, జూలై 15(ప్రజా జ్యోతి):** భార్య భర్తల పంచాయతీలో ఇరువర్గాల మధ్య వివాదం పెరిగి ఒకరి నొకరు పరస్పరంకత్తులు , రాడ్లు, కర్రలు, హ్యాండ్ పంచ్లతో ఇరువర్గాలు ఒకరి పై మరొకరు విచక్షణారహితంగా దాడులు జరుపు కోవడంతో ఇద్దరూ మృతి చెందిన సంఘటన మాఫియాను తలపించే విధంగా,సుల్తానాబాద్ లో చోటుచేసుకుంది. మృతుల బంధువుల కథనాల మేరకు,పెద్దపల్లి కి చెందిన మోటం లక్ష్మి, 20 సంవత్సరాల క్రితం ఓదెల మండల కేంద్రానికి చెందిన మోటం మారయ్యను వివాహం చేసుకుంది. లక్ష్మి కి ఇద్దరు కుమార్తెలు రమ్య, మోటం అపర్ణలు ఉన్నారు. వీరిద్దరి భార్యాభర్తల పంచాయతీ గత 5 నెల నెలల నుండి పెండింగ్లో ఉండడంతో, మారయ్య భార్య లక్ష్మి కాపురానికి రాకపోవడంతో, మారయ్య పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఇరువర్గాలము పెద్దమనుషులలో మాట్లాడుకుని తీర్మానం చేసుకుంటామని చెప్పి, మంగళవారం ఇరువర్గాలు సుల్తానాబాద్ మండలం సుగ్లాం పల్లి శివారు హర్యాలీ కిసాన్ బజార్ కు ఎదురుగా ఉన్న ప్లాట్ లలో, పెద్దమనుషులు పంచాయతీ నిర్వహించగా, ఇరు వర్గాల మధ్య వివాదం పెరగడంతో, పెద్ద పెల్లి శాంతినగర్కు,చెందిన పస్తం జంపయ్య వర్గీయులు, పస్తం అమృతమ్మ, పస్తం లక్ష్మణ్, పాచర్ల పొడి నాగరాజు, పాచర్ల పొడి స్వరూప, ముందస్తు పక్క వ్యూహంతో బొలెరో దాచిన కత్తులు రాడ్లు పంచులతో, మారయ్య వర్గంపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో, మోటం మల్లేష్,(27), తండ్రిమోటం సారయ్య,(55) తో పాటు ఐదుగురు కొడుకుల పై దాడి జరిగింది. అంతేకాకుండా, మారయ్య వెంట వచ్చిన పెద్దమనుషులు రేవెల్లి యాకయ్య, వీరస్వామి, యాదగిరి, సంతు లపై సైతం దాడి జరగగా స్వల్పంగా గాయపడ్డారు. పస్తం జంపయ్య అనుచరులు, భూపాలపల్లి జిల్లా గణపురం గ్రామానికి చెందిన షేర్ల రవి, పస్తం సారయ్య, తో పాటు సారయ్య తమ్ముడు, పెద్దపల్లి కి చెందిన అల్తాఫ్, వారి తమ్ముళ్లు ఇద్దరితోపాటు పస్తం సాయమ్మ, పస్తం లక్ష్మి, పష్టం శ్రీనిధి, శేర్ల లక్ష్మి , పాచర్ల పొడి లక్ష్మి దాదాపు 50 మంది దాడిలో పాల్గొన్నారు. దాడిలో పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన గాండ్లగణేష్, (45) లు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు,,కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన మోటం మల్లేష్ (27)ను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయుచుండగా ఆసుపత్రిలో మృతి చెందాడు. తీవ్ర గాయాల పాలైన మోటం మధునయ్యకు ఛాతిలో పంచ్ చాకుతో పొడవగా, మోటం సారయ్యకుతలకు బలమైన గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.మోటం మారయ్యకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. ఇరువర్గాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుబ్బారెడ్డి తెలిపారు. కాగా మాఫియాను తలపించే విధంగా దాడులు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఆస్పత్రి వద్ద బంధువుల రోదనలతో మారుమోగాయి. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న మార్చురీ గదిలో ఉన్న మోటం మల్లేష్ మృతదేహాన్ని డిసిపి కరుణాకర్ ఏసిపి గజ్జి కృష్ణ పరిశీలించారు.సీఐ సుబ్బారెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు శ్రావణ్ కుమార్, సిహెచ్ సనత్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మీనారాయణ రమేష్ తదితరులు ఉన్నారు.

# పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**2 నెలల్లో వృద్ధాశ్రమం, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పూర్తి చేయాలి**

**సుల్తానాబాద్ పట్టణంలో పర్యటించి, పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -15:** సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హెూమ్, చిల్డ్రన్ హెూమ్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ లోని వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హెూమ్, చిల్డ్రన్ హెూమ్ పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేసి 2 నెలల్లో ఈ భవనాలను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ భవనాలలో వృద్ధులకు పిల్లలకు అనుకూలంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ పనులను సైతం 2 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రాధాన్యత కల్పించాలని, రోడ్ల పై చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం హ కార్యక్రమం కింద సుల్తానాబాద్ మున్సిపాలిటీకు కేటాయించిన లక్ష్యం మేరకు గుంతల తవ్వకం పనులు పూర్తి చేసి నాటికి మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్, ఈఈ పంచాయతీరాజ్ గిరిష్ బాబు,మున్సిపల్ కమిషనర్ రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం వైఖరితో దేశంలో భయానిక పరిస్థితులు

**-ఆందోళనకారంగా ఓటర్ జాబితా సవరణ నిబంధనలు**

**-ప్రజలు తిరుగుబాటుతోనే దేశానికి రక్షణ**

**-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య**




**గోదావరిఖని , జులై 15(ప్రజా జ్యోతి) :** దేశం ప్రమాదకరంగా మారేలా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య ఆరోపించారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.విదేశీయులు అనే సాకుతో వేధింపులకు గురిచేస్తుందని,తమ పార్టీకి ఓట్లు వేయరని అనుమానం ఉన్న వారిపై దాడులు మొదలు పెట్టిందన్నారు.ఢిల్లీ,ఉత్తరప్రదేశ్,బీహార్ లాంటి మరికొన్ని రాష్ట్రాల్లో ఈ దాడులు మొదలాయా మొదలయ్యాయని తెలిపారు.ఇది దేశమంతా విస్తరించే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు 40,50 సంవత్సరాల నుండి ఆయా రాష్ట్రాల్లో నివసిస్తున్నప్పటికీ దేశ పౌరులని అని రుజువు చేసుకోవాలనడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు.రుజువు చేసుకోవడానికి సాధ్యం కానీ నిబంధనలో విధించడం తీవ్ర అభ్యంతర కరమన్నారు.రుజువు చేసుకోవలసిన వారు తమ తల్లిదండ్రుల జనన ధ్రువీకరణ పత్రం జతపరచాలనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.అత్యధికంగా చదువురాని,వ్యవసాయ, రైతు,పేద కూలీలు,కౌలు రైతులు రుజువు చేసుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని,రుజువు చేసుకోలేని వారిని వేధింపులకు గురి చేస్తున్నారని ఆక్షేపించారు.ఇప్పటికే అనేక రాష్ట్రాలలో లక్షల ఓటర్లను తొలగించారని,2003లో ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం సరికాదన్నారు.బిజెపికి ఓటు వేయరనే అనుమానంతో సుమారు 2కోట్ల మందిని ఏరిపారేయడానికి వేసిన ఎత్తు గడ అన్నారు.అస్సాంలో 19 లక్షల మంది కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని గుర్తు చేశారు.దేశ ప్రజలందరు బిజెపి ప్రభుత్వ విధానాలను నిలదీయాలని వీరయ్య పిలుపునిచ్చారు.తెలంగాణలో పంటలు వేసే సీజన్ ప్రారంభమైందని,రైతులకు యూరియా కొరత తీవ్రంగా ఉందని,యూరియా కోసం రైతులు క్యూలో నిలబడాల్సి వస్తుందన్నారు.పంట సీజన్ ప్రారంభంలోనే రైతులకు యూరియాను ఎందుకు నిల్వ పెట్టలేదని ప్రశ్నించారు.తక్షణమే రైతులకు యూరియాను అందుబాటులకు తేవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని అన్నారు.గురుకుల,ఆదర్శ పాఠశాలలలో ఫుడ్ పాయిజన్ కావడం వల్ల విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని,మరికొందరు విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని,ఈ విషయంలో ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ చేపట్టి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి వై.యాకయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.ముత్యంరావు,వేల్పులకుమారస్వామి,ఏ.మహేశ్వరి,ఎం.రామా చారి,జిల్లా కమిటీ సభ్యులు మెండే శ్రీనివాస్,మేదరి సారయ్య నాయకులు ఆరెపల్లి రాజమౌళి పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ**

**-సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి-వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -15:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.టీబీ ముక్త్ భారత్, గర్భిణీ మహిళల ఆరోగ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మలేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం క్రింద లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మహిళా శక్తి సంబురాలు సభా స్థలి పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూలై -15:** జిల్లాలో బుధవారం జరిగే మంత్రుల పర్యటనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో మహిళా శక్తి సంబరాలకు కోసం చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బుధవారం పెద్దపల్లి లోని స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్షతన మహిళా శక్తి సంబరాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, దుదిళ్ళ శ్రీధర్ బాబు, సీతక్క హాజరు కానున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం బ్యాంకు లింకేజీ చెక్కులు వడ్డీ రాయితీ చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులను మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారని, పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘ సభ్యులు అందరూ సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలని, మంత్రుల వాహనాలు వచ్చేందుకు ప్రత్యేకంగా మార్గం ఏర్పాటు చేయాలని అన్నారు. సభలో ఉండే మహిళలకు అవసరమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ఎక్కడా ట్రాఫిక్ సమస్య రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మహిళా శక్తి సంబరాల కార్యక్రమ సమయంలో సౌండ్ సిస్టం సమర్థవంతంగా పనిచేసే విధంగా చూడాలని అన్నారు. మంత్రులు చెక్కులు అందించే మహిళ సంఘాల, సభ్యులు స్టేజ్ వద్ద అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సభ నిర్వహణకు సంబంధించి అవసరమైన బ్యారికేట్లు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ డ్రైవర్లకు ట్రాఫిక్ ఏసీపీ కౌన్సిలింగ్



**కరీంనగర్ క్రైం,జులై 15 ,ప్రజాజ్యోతి:** మంగళవారం అంబులెన్స్ డ్రైవర్లకు కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన రహదారిపై అంబులెన్స్‌లను అడ్డదిడ్డంగా నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని,దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.అంబులెన్స్‌లు అత్యవసర సేవల్లో ఉంటాయని,వాటిని రహదారిపై ఇష్టానుసారంగా నిలిపి ఉంచడం వల్ల అంబులెన్స్ రాకపోకలకు సాధారణ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.అంబులెన్స్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ప్రయాణీకులను ఎక్కించుకునేందుకు, దించేందుకు మాత్రమే రోడ్డు పక్కన ఆగాలని సూచించారు,రోడ్డుపై వరుసగా నిలపడం వల్ల ఇతర వాహనాలు వెళ్ళడానికి ఇబ్బందిగా ఉంటుందని,దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీముల్లా ఖాన్,రమేష్ పాల్గొన్నారు.

## పాఠశాల గుండా అనుమతి లేని డ్రైనేజ్ నిర్మాణం

**- ఆర్జీ-3 సింగరేణి యాజమాన్య వైఖరి పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం**



**రామగిరి, జూలై 15 (ప్రజాజ్యోతి) :**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల గుండా డ్రైనేజ్ కాలువ వేసేందుకు సింగరేణి యాజమాన్యం చేపట్టిన చర్య విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళనను కలిగిస్తోంది. స్థానిక రత్నపూర్ గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకోకుండా, పాఠశాల ప్రాంగణాన్ని దాటి మురుగు నీరు పారేలా నిర్మాణం చేపట్టిన సింగరేణి వ్యవహారశైలి ప్రజాస్వామ్య పరంగా విమర్శలకు దారితీస్తోంది. సింగరేణి నిర్మించిన ఆర్%ఆ%ఆర్ కాలనీల నుండి విడుదల అయ్యే మురుగు నీటిని వరద కాలువకు అనుసంధానిస్తూ ఆర్జీ-3 సింగరేణి యాజమాన్యం చెప్పటిన నిర్మాణంతో పిల్లలు చదువుకునే స్థలంలో మురుగు నీటి ప్రవాహం ఏర్పడితే ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో నీరు పాఠశాలలోకి చేరే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "పాఠశాలలే పిల్లల భవిష్యత్‌కు పునాది. అలాంటి ప్రాంగణాల్లో మురుగు కాలువలు ఎలా వేస్తారు?" అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక పరిపాలన అధికారులతో చర్చించకుండా, ప్రజల అభిప్రాయాలు పట్టించుకోకుండా సింగరేణి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్న తీరుపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ఇప్పటివరకు సింగరేణి నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాకపోగా, పనులు కొనసాగుతుండటం మరింత ఆగ్రహానికి దారితీస్తోంది. అధికారులు నిశ్చలంగా ఉండటంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి ముప్పు

**- సైబర్ మోసాలు, డ్రగ్స్ ప్రమాదాలపై పోలీసుల అవగాహన సదస్సు**



**రామగిరి, జూలై 15 (ప్రజాజ్యోతి) :** డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి ముప్పు అని, వాటికి యువత దూరంగా ఉండాలని మంథని సిఐ బి.రాజు పేర్కొన్నారు. రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో మంగళవారం సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం, ట్రాఫిక్ నియమాలు, డయల్ 100 వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రామగిరి పోలీస్ శాఖ ప్రత్యేక సదస్సును నిర్వహించింది. మంథని సిఐ బి. రాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ టీ. శ్రీనివాస్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సైబర్ మోసాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటి నుంచి ఎలా జాగ్రత్త పడాలో, బ్యాంకింగ్ ఫ్రాడ్లు, ఫోన్/ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాల గురించి ప్రజలకు వివరించారు. అనుమానాస్పద లింకులు, అపరిచితుల నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. అలాగే, గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల వినియోగం యువతను ఎలా బానిసలుగా మారుస్తోందో, వాటి వల్ల ఆరోగ్యానికి, భవిష్యత్తుకు ఎలాంటి ప్రమాదాలు ఉంటాయో వివరించారు. యువత ఈ మార్గానికి తొలగకుండా ఉండేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు సంయమనం పాటించాలని సూచించారు. డయల్ 100 ద్వారా ఎమర్జెన్సీ సమయంలో ఎలా సహాయం పొందవచ్చో, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులను సమయానికి సమాచారంతో అందగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల పాటించకపోవడం వల్ల వచ్చే ప్రమాదాలను గుర్తు చేసి, హెల్మెట్ ధరించడంలాంటి చిన్న చిన్న చర్యలే ప్రాణాలను కాపాడతాయని సిఐ బి. రాజు అన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రశ్నలు అడిగి స్పందించగా, పోలీసులు వాటికి సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఈ తరహా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

# మహిళా శక్తి సంబురాలను విజయవంతం చేయాలి

**- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -15: బుధవారం పెద్దపల్లి జిల్లా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగే మహిళా శక్తి సంబరాలు సభను విజయవంతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి లోని స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్షతన మహిళా శక్తి సంబరాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, దుదిళ్ళ శ్రీధర్ బాబు సీతక్క హాజరు కానున్నారని తెలిపారు.మహిళా సాధికారత కోసం బ్యాంకు లింకేజీ చెక్కులు వడ్డీ రాయితీ చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులను మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారని, పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘ సభ్యులు అందరూ సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పేరిట మట్టి దందా

**- రెవెన్యూ అధికారుల మౌనమే ఊతమా?**



రామగిరి, జూలై 15 (ప్రజాజ్యోతి) : రామగిరి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట మట్టి దందా బహిరంగంగా సాగుతుండటం పలు అనుమానాలకు రేకెత్తిస్తుంది. రత్నాపూర్ గ్రామపంచాయతీని ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తరువాత, సెంటినరీ కాలనీ పరిసరాల్లో, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, నూతన ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ట్రాక్టర్ ట్రిప్కు రూ.500 నుండి రూ.750 వరకూ వసూలు చేస్తున్న ఈ దందా, రెవెన్యూ అధికారుల కళ్లముందే రోజంతా సాగుతుండటం పలు అనుమానాలకు దారితీస్తోంది. అధికార యంత్రాంగం ఉండటంతో అక్రమాలపై ఎవ్వరూ స్పందించకపోవడం గమనార్హం. ప్రభుత్వం ఈ దందాపై గట్టి చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు.

## సెంటినరీ కాలనీ జోన్-1 లో ఘనంగా గోరింటాకు పండుగ..



రామగిరి, జూలై 15 (ప్రజాజ్యోతి) : రామగిరి మండలం సెంటినరీ కాలనీ జోన్-1 లో గోరింటాకు పండగను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసం సందర్భంగా సెంటినరీ కాలనీ జోన్-1లో గోరింటాకు పండగను మంగళవారం మహిళలు ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో ఈ వేడుకలు జరిపి ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఆషాఢ మాసంలో గోరింటాకు వేడుకలు స్నేహాన్ని, బంధాలను బలపరుస్తాయని మహిళల నమ్మకం. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కోర్టు కేసుల్లో స్పష్టమైన కౌంటర్ సకాలంలో దాఖలు చేయాలి**

**ఏఐ టూల్స్ వినియోగం ద్వారా మరింత మెరుగ్గా విధుల నిర్వహణ**

**కోర్టు కేసులు, ఆర్.టి.ఐ. దరఖాస్తులు, ప్రజావాణి, ప్రజాదర్బార్ దరఖాస్తుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -15: పెద్దపల్లి జిల్లాలో అధికారులు నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హై కోర్టు కేసులు, ఆర్.టి.ఐ. దరఖాస్తులు, ప్రజావాణి, ప్రజా దర్బార్ దరఖాస్తుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ్ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కోర్టు కేసులను సరిగ్గా ఫాలో కాకపోవడం వల్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వస్తున్నాయని, ప్రతి శాఖ తమ పరిధిలో కోర్టు కేసులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని, సరైన కౌంటర్ సకాలంలో ఫైల్ చేయాలని, మన దగ్గరి నుంచి కేసు సంబంధించిన డాక్యుమెంట్స్ ఫైల్ చేయాలని అన్నారు.సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులకు నిబంధనల ప్రకారం సమాధానం సకాలంలో పంపాలని, ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ ఉండవద్దని అన్నారు. దిశ సమావేశం సంబంధించిన మీటింగ్ పై తీసుకున్న చర్యలు రిపోర్ట్ రేపటి వరకు డి.ఆర్.డి.ఓ కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రోటోకాల్ సంబంధించి చెక్ లిస్ట్ ప్రతి శాఖ పంపాలని అన్నారు. ప్రతి నెలా జిల్లా అధికారులు తమ టూర్ డైరీ వివరాలు, ఓవరాల్ యాక్టివిటీ కలెక్టరేట్ హెచ్ విభాగానికి సమర్పించాలని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో శాఖపరమైన లక్ష్యాలు, వాటి సాధనకు తయారు చేసుకున్న ప్రణాళికలు రిపోర్ట్ అందించాలని అన్నారు. ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్ట్ పద్ధతులలో సిబ్బంది నియామకం సంబంధించి ప్రతి అంశాన్ని కలెక్టరేట్ దృష్టికి తప్పనిసరిగా తీసుకొని రావాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సజావుగా నియామకం జరిగేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎక్కడా కూడా అవినీతి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏఐ టూల్స్ వాడుతూ మన కార్యాలయ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. చాట్ జి.పి.టి, నోట్ బుక్ ఎల్ ఎం వంటి టూల్స్ ఉపయోగం ద్వారా తక్కువ సమయంలో మరింత మెరుగ్గా పని చేయవచ్చని, దీని పై జిల్లా అధికారులు అవగాహన పెంచుకొని సిబ్బందికి నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. -

# ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ తరహాలోని కంటి శస్త్ర చికిత్సలు

**-డా. శ్రీధర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, సూపరింటెండెంట్**





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) : జూలై 15: పెద్దపల్లి లో 15లక్షల వ్యయంతో గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర విభాగం సమర్థవంతంగా పని చేస్తుందనీ, సుమారుగా నెలకు 100 %- % 150 కంటి ఆపరేషన్స్ జరుగుచున్నవి. ఇప్పటి వరకు దాదాపు 1200మందికి డా. సబిహ మరియు డా. సింధూర లు విజయవంతంగా ఆపరేషన్స్ నిర్వహించారాని తెలిపారు. ఈ ఆపరేషన్ లో మనం కార్పొరేట్ ఆసుపత్రి లో వాడే నాణ్యమైన ఇంపోర్టెడ్ లెన్స్ లను ఉపయోగిస్తున్నామని, జిల్లా కలెక్టర్ సహకారంతో ఇప్పటి నుంచి ఆపరేషన్ అయిన ప్రతి పేషెంట్ కి ఉచితంగ కరెక్షన్ గ్లాస్సెస్ (కళ్ళద్దాలు) ఇవ్వబడినని,ఇట్టి సౌకర్యాన్ని ప్రజలు పెద్ద ఎత్తులో ఉపయోగించుకోవాలని డా. శ్రీధర్, సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, పెద్దపల్లి ఒక ప్రకటన లో తెలిపారు.

# మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడి ఘనంగా జన్మదిన వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 15: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ని అంబేద్కర్ విగ్రహం సమీపంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ జన్మదిన వేడుకలను మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఘనంగ నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గార్లన వేల సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ ఎంపీటీసీలు మొండయ్య మొగిలి సదానందం బంగారు రమేష్ పోచారం సదానందం గౌడ్ మాజీ సర్పంచులు మాదాసి సతీష్ ఒరుగంటి కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ రాజమల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనగంటి రవి పోల్సాని సునీల్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుల లొంగుబాటు

**నాలుగు దశాబ్దాలపాటు సిపిఐ మావోయిస్టు లో పనిచేసి లొంగిపోయిన**

**సీనియర్ మావోయిస్టు నాయకులు ఆత్రం లచ్చన్న, ఎస్ సీఎం,చౌదరి ఆంకుభాయి, డీసీఎం**

**అజ్ఞాతం లో ఉన్న అదిలాబాద్ కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం.**

**లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తాం**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**



**ఎద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 15:** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇరువురు సీనియర్ అజ్ఞాత నాయకులు రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట మంగళవారం రోజున లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా సిపి లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరాలు వెల్లడించారు. 1. ఆత్రం లచ్చన్న ఏ గోపన్న ఏ రాజప్ప తండ్రి భీమయ్య, వయస్సు : 65 సం.లు, కులం : ఎస్టి (మన్నె), పారపెల్లి గ్రామం,కోటపల్లి మండలం, మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం. రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్ సీఎం) / ఇంచార్జీ డివిజన్ టెక్నికల్ టీం, నార్త్ బస్తర్ డివిసి, ఛత్తీస్గఢ్. ఇతను 1983 సంవత్సరంలో సిపిఐ (ఎంఎల్) పీడబ్ల్యూ లో దళ సభ్యుని చేరి చెన్నూర్ దళం లో పనిచేశాడు. 1988 సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతి పొంది సిర్పూర్ దళానికి డిప్యూటీ కమాండర్ గా పనిచేశాడు. 1989 సంవత్సరంలో చౌదరి ఆంకుభాయి ఏ అనితక్క ని వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పార్టీ అతడిని 1995 వ సంవత్సరంలో టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ చేసి పట్టణ ప్రాంతానికి పార్టీ పని నిమిత్తం పంపించారు. 2002 సంవత్సరంలో డీసీఎం గా పదోన్నతి పొంది తిరిగి డీకే ఎస్ జెడ్ సి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యాడు. 2007 సంవత్సరంలో పార్టీ అతడిని నార్త్ బస్తర్ డివిసి టెక్నికల్ డిపార్ట్మెంట్ కి ఇంచార్జ్ గా నియమించింది. 2023 సంవత్సరంలో ఇతనికి డీకే ఎస్ జెడ్ సీఎం గా పదోన్నతి లభించింది. లొంగిపోయేంతవరకు లచ్చన్న అక్కడే పనిచేస్తున్నాడు. ఆత్రం లచ్చన్న పై తెలంగాణ లోని వివిధ జిల్లాలలో 35 కేసులు నమోదచేబడ్డాయి. 2. చౌదరి ఆంకుభాయి ఏ అనితక్క ఏ లక్ష్మి, భర్త ఆత్రం లచ్చన్న ఏ గోపన్న, వయస్సు: 55 సంవత్సరాలు, కులం : బిసి (ఆరే) , ఆగరగుడా గ్రామం, బెజ్జూర్ మండలం, కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. డీసీఎం, డివిజన్ టెక్నికల్ టీం, నార్త్ బస్తర్ డివిసి, ఛత్తీస్గఢ్. అనితక్క 1988 వ సంవత్సరంలో తన అన్న చౌదరి చిన్నన్న ప్రోత్సాహంతో సిపిఐ (ఎంఎల్ )పిడబ్ల్యూ లో దళ సభ్యురాలిగా చేరి సిర్పూర్ దళం లో పనిచేసింది. అలా సిర్పూర్ దళంలో పనిచేస్తుండగా సిర్పూర్ దళం డిప్యూటీ కమాండర్ గా పనిచేస్తున్న ఆత్రం లచ్చన్నని వివాహం చేసుకుంది. 1995 వరకు సిర్పూర్ దళంలోనే పనిచేసి 1995 లో తన భర్తతో పాటు పట్టణ ప్రాంతానికి బదిలీ అయింది. 2002 సంవత్సరంలో ఏ సీఎం గా పదోన్నతి పొంది తిరిగి డీకే ఎస్ జెడ్ సి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ కి తన భర్త తోపాటుగా బదిలీ అయ్యింది. 2007 సంవత్సరంలో అనితక్క నార్త్ బస్తర్ డివిసి టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యింది. లొంగిపోయేంతవరకు నార్త్ బస్తర్ డివిసి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ లో డీసీఎం పనిచేస్తుంది. చౌదరి ఆంకుభాయి పై కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లో 14 కేసులు నమోదచేబడ్డాయి. **మీ ఊరికి రండి! మావోయిస్టులకు పోలీస్ వారి ఆహ్వానం!!** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన స్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుంది. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నివిధాల తోడ్పాటును అందిస్తుంది. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని హామీ ఇస్తున్నాం. ప్రజా సంఘాల ముసుగులో %-% దందాలు కొంతమంది వ్యక్తులు ప్రజా సంఘాల ముసుగులో శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుంది. వారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. యువత మరియు ప్రజలు ఇటువంటి వారికి దూరంగా ఉండాలి. మావోయిస్టులకు నేటి యువత దూరం ? ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారు. మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయింది. చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదు. కాలం చెల్లిన సిద్ధాంతం మావోయిజంనేటి ప్రపంచంలో మావోయిజం కాలం చెల్లిన సిద్ధాంతంగా మిగిలిపోయినది. హింసను ప్రేరేపించే సిద్ధాంతాన్ని ప్రజలు తిరస్కరించారు. ప్రపంచంలోని అనేక దేశాలలో ఈ మావోయిజం కనుమరుగైపోయింది. **పోరు వద్దు!! - ఊరు ముద్దు!!** ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి!! - జనజీవన స్రవంతిలో కలవండి!! ఈ సమావేశంలో సమావేశంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, కోటపల్లి ఎస్సై రాజేందర్, నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్, సిబ్బంది పాల్గొన్నారు

## మేడారం, మల్లూరు యాత్ర స్పెషల్ ఆర్టీసీ బస్సు

### డిపో మేనేజర్ రవీంద్ర నాథ్



**జమ్మికుంట, జూలై15( ప్రజాజ్యోతి ) :** హుజురాబాద్ డిపో నుండి మల్లూరు, మేడారం , రామప్ప , లక్నవరం వెళ్ళే ప్రయాణికులకు జూలై20న అవకాశం కల్పిస్తున్నాం అని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు. జూలై 20 ఉదయం 6 హుజురాబాద్ డిపో నుండి ప్రత్యేక బస్సు బయలుదేరి వెళ్లనుందని అన్నారు. పెద్దలకు రూ. 800, పిల్లలకు రూ. 430 అని అడ్వాన్స్ బుకింగ్ కొరకు డిపో మేనేజర్ 9959225924, యస్ టి ఐ: 9704833971 సంప్రదించాలని కోరారు.

## మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం




**ఇల్లందకుంట,జూలై15( ప్రజాజ్యోతి ):** ఇల్లందకొండలో ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు అన్వేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అన్వేష్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో చేయలేని బీసీ రిజర్వేషన్ 42%, నూతన రేషన్ కార్డుల మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వలసాని సుమన్ హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో లక్షల 61 వేల కొత్త రేషన్ కార్డులు విడుదల చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంలో నిరుపేదలకు ఉపయోగం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,నియోజకవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, హుజురాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ కమలాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుమ్మరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తా



రాష్ట్ర కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లు అన్నారు హైదరాబాదులోని డాక్టర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆయన రాష్ట్ర మంత్రి ఆయన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుఅసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంధిల రాజశేఖర్ పెద్దపల్లి జిల్లా నాయకులు సంకటి రామ్మూర్తి బందెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు రిజర్వేషన్లు

**బీసీలకు 42శాతం రిజర్వేషన్ పై సంబురాలు**

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్**

కొడిమ్యాల,జూలై 15,(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేస్తుండడం పట్ల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి,టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసేందుకు సిద్ధమవడం బీసీల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.రాజకీయంగా బీసీలు ఉన్నత స్థానంలో నిలిచేందుకు ఈ రిజర్వేషన్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో సీఎంగా కేసీఆర్ చేయలేని పనులను సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నందుకు ఎమ్మెల్సీ కవిత సంబురాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.మండల అధ్యక్షుడు చిలివేరి నారాయణ,నాయకులు కదారి మల్లేశం,కంచర్ల రవి,కొండూరి రాజేష్,తాళ్లపెల్లి అంజయ్య,రాజేందర్,స్వామి, అంతడుపుల జలెందర్,చిర్ర చింటు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భగవద్గీత శిక్షణ తరగతులు

జగిత్యాల టౌన్,జూలై 15, (ప్రజాజ్యోతి) జగిత్యాల పట్టణంలోని స్థానిక వాణి నగర్ లోని శ్రీ నారాయణ దాసు ఆశ్రమం లో జులై 10వ తేదీ గురువారం నుండి శ్రీ వేముల రాంరెడ్డి ఆధ్వర్యం లో జరుగుతున్న భగవద్ గీత శిక్షణ తరగతులు 6 రోజు కు చేరాయి. మంగళవారం రోజున16 వ అధ్యాయం లోని దైవసూర సంపత్ విభాగ యోగం గురించి ఆచార్యులు రాంరెడ్డి చెబుతుంటే,శ్రోత లు అందులో లీనమై వినడం కనిపించిందని,వారు మధ్య, మధ్య, చిన్న హాస్య ఛలోక్తులు చెబుతుంటే, కడుపుబ్బ నవ్వడం కనిపించిందని.తవుటు రాంచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎలగందల కైలాసం, నూనె కుమార్, మార రాజేశం, కటుకం సురేష్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం మాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# డిఐఓ ఆకస్మిక తనిఖీలు



కొడిమ్యాల,జూలై 15,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో సోమవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్,ఆసుపత్రి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. గర్భిణులు,చిన్నారులకు ఇవ్వాల్సిన రోగనిరోధక ఇంజెక్షన్లు,వాక్సిన్ల నిల్వలపై వివరాలు సేకరించారు.అనంతరం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లి ఇటీవల పనిచేయడానికి చేరిన వైద్యుడి ఎన్రోల్మెంట్ వివరాలను విచారించినట్లు తెలిసింది.

# భరోసా ముసుగులో భయానికి గురిచేస్తున్న చిట్ ఫండ్ వ్యవస్థ

**ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్**



జగిత్యాల,జులై 15, (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో చిట్ ఫండ్ వ్యవస్థ పేరు చెడిపోయేలా నడుస్తున్నది. సద్వినియోగానికి అనుకూలంగా ఉండే ఈ వ్యవస్థను కొందరు లబ్ధిదారులు, యాజమాన్యాలు అత్యంత ఘోరంగా దుర్వినియోగం చేయడం వల్ల ఎంతోమంది సామాన్యులు ఆర్థికంగా నాశనమై, జీవనోద్యమం కోల్పోతున్నారు. చట్టబద్ధత ఉన్నా – నిర్వాహనంలో అమాయక ప్రజల నమ్మకాన్ని పణంగా పెట్టి, వేలాది కోట్ల రూపాయల మోసాలకు పాల్పడుతున్న తీరును మనం వేయించుకోలేం.

## ఇంకా కొన్ని ప్రధాన సమస్యలు:

పేద, మధ్య తరగతిపై తీవ్ర ప్రభావం – చిట్టి సంస్థలు లక్షలు పెట్టినవారితో కాక, నెలకు వంద రూపాయల నుంచి తక్కువ మొత్తాలు చెల్లించే మధ్య తరగతిని లక్ష్యంగా చేసుకొని మోసం చేస్తున్నాయి. ఇది ఆర్థిక అసమానతను పెంచుతోంది.

పత్రాల నిర్వహణలో అసంఘటితత – చాలాచోట్ల చిట్టి ఖాతాదారులకు ఎటువంటి సరైన రశీదులు ఇవ్వకుండానే డబ్బులు వసూలు చేస్తున్నారు. పాత పద్ధతుల ద్వారా, చేతితో రాసిన లెక్కల ద్వారా వ్యవహారాలు జరుగుతున్నాయి.

అనధికార వ్యక్తులకు వ్యవస్థ భారం అప్పగింత – నిజమైన ఉద్యోగులు కాదు, నోమినీలు, బోగస్ మేనేజర్లు చిట్ వ్యవస్థను నడుపుతున్నారు. వారికి నిబంధనలపై అవగాహన లేకపోవడంతో వారి నిర్ణయాలు బాధితులను చిత్తశుద్ధిలేని వ్యవస్థలోకి నెట్టేస్తున్నాయి.

మౌఖిక హామీలు – లిఖిత ఆధారాల లేమి –చిట్ ఎత్తిన వారిని నోటితోనే హామీలు ఇస్తూ, కొన్ని నెలల్లో ఇస్తాం, బ్యాంకు ట్రాన్స్ఫర్ జరుగుతుందని చెప్పి కాలయాపన చేస్తున్నారు. న్యాయపరంగా నిలబడే ఆధారాలేవీ లేకపోవడం వలన బాధితుల దారితప్పే పరిస్థితి. ప్రభుత్వ వెనుకంజ – ప్రజలలో నమ్మకం కోల్పోయే ప్రమాదం

– ప్రభుత్వం స్పందించకపోవడం, చిట్ మాఫియాతో ఉన్న సంబంధాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవస్థపై ప్రజల్లో మరింత వ్యతిరేకత పెరగకుండా ఉండాలంటే చర్యలు తక్షణం ప్రారంభించాలి.

## చిట్టి మాఫియా - రాజకీయ సంరక్షణ

%-%కొన్ని చిట్ సంస్థల యాజమాన్యాలకు రాజకీయ నాయకుల మద్దతు ఉండటం వలన, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇది నేరవర్గాలను గూండా మాఫియాలను ప్రోత్సహిస్తోంది.

బహిరంగ సమీక్షలు లేకపోవడం

%-% చిట్ కంపెనీలు ప్రతి ఏడాది నిర్వహించే లావాదేవీలను సభ్యులకు బహిరంగంగా వివరించాల్సిన అవసరం ఉంది. కానీ నిజంగా కనీస సమీక్షలు జరగడం లేదు.

చెల్లించని సంస్థల కంటే బాధితులే నిందితులు అయ్యే పరిస్థితి

డబ్బులు ఇవ్వని సంస్థలు తప్పించుకుంటున్నా, బాధితులే తమ డబ్బులు అడిగినందుకే బెదిరింపులకు గురవుతున్నారు. నేరసంస్థలు మాదిరిగా బౌన్సర్లను నియమించి ప్రజల మీద మానసిక దాడి కొనసాగిస్తున్నారు

ఫేక్ అకౌంట్లు

%-% వంచనకు దారితీసే ఆర్థిక వ్యవస్థ %-% పలు చిట్ సంస్థలు, రిజిస్టర్ చేసిన పేరు వేరు, డబ్బులు వసూలు చేసే ఖాతాలు వేరు. సభ్యులు తమ డబ్బులు ఎక్కడ పోతున్నాయో కూడా తెలుసుకోలేని స్థితి. ఖాతా నంబర్ ఇవ్వకుండా నగదు వసూలు చేస్తున్న పద్ధతులు కూడా కొనసాగుతున్నాయి.నిర్ధారిత సమయానికి చెల్లింపులే నమ్మకానికి ఆధారం

ఒక చిట్ వ్యవస్థలో నిజమైన నైతికత దాచినదే %-% నిబంధనలను కచ్చితంగా పాటించడమే. తక్కువ డబ్బుతో పెద్ద అవసరాలను తీర్చుకునే అవకాశం అనే లక్ష్యంతో చిట్ వ్యవస్థలు ప్రారంభమయ్యాయి. కానీ ఈ రోజు అవి వృద్ధిచెందే కొద్దీ మోసం చేసే మార్గాలుగా అభివృద్ధి చెందుతున్నాయి.ప్రజల సహకారంతో సమాజ హితం సాధ్యమే

ఒక్కో బాధితుడు తనకు జరిగిన అన్యాయాన్ని సోషల్ మీడియా ద్వారా, ప్రజా వేదికల్లో తెలిపే ప్రయత్నం చేయాలి. సంఘాలుగా, బాధిత సంఘాలుగా ఏర్పడి, కౌన్సిల్, కమిషన్ల ముందు, ప్రజా ప్రతినిధుల ముందు సమస్యను ఉంచాలి. చట్టపరమైన సమాచారం సంపాదించి, ఆర్టిఐ ల ద్వారా అధికారుల నిర్లక్ష్యాన్ని బయటపెట్టాలి. చివరగా…

ఒక్కో చిట్టి మోసం ఒక్కో కుటుంబాన్ని నాశనం చేస్తుంది. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు %-% ఒక తరం భవిష్యత్తుకు పెద్ద ముప్పు. చట్టాలు ఉండటం కాదు, వాటిని అమలు చేయాలన్న బాధ్యతే ప్రధానమైనది.

ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం, చిట్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, న్యాయవ్యవస్థ బాధితుల పక్షాన నిలవాలి. బాధితులకు న్యాయం చేయడంలో ఆలస్యం జరిగితే %-% ప్రజాస్వామ్యంలో చట్టంపై ప్రజల విశ్వాసం గల్లంతవుతుంది.

ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్
సామాజిక, ఆర్థిక, న్యాయ, ధార్మిక అంశాలపై విశ్లేషకులు
Email: vijaytanu71@gmail.com

# నేటి కాలంలో రక్షణకు కరాటే ఎంతో అవసరం

**నేటి సమాజంలో కరాటే శిక్షణ ప్రతి ఒక్కరికి అవసరం**

**ఆరుముళ్ళ పవన్ కరాటే శిక్షకులు**




జగిత్యాల్ టౌన్,జూలై 15, (ప్రజాజ్యోతి) కరాటే అంటే మెరుగైన శారీరక దృఢత్వం, బలం, సమన్వయంతో సహా అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది అభ్యాసకులకు స్వీయ రక్షణ నైపుణ్యాలను అందిస్తుంది. ఆత్మవిశ్వాసం క్రమశిక్షణను పెంచడానికి కరాటే ఎంతో దోహదపడుతుంది. అదనంగా కరాటే అభ్యాసం ఒత్తిడిని తగ్గించడానికి, మానసిక దృష్టిని మెరుగుపరచడానికి గొప్ప మార్గం అని చెప్పుకోవచ్చు కరాటే వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు ఏకాగ్రత విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. కరాటే మనుషుల బలం, ఫిట్నెస్, కోఆర్డినేషన్, బ్యాలెన్స్,యాక్టివ్ నెస్ మెరుగుపరుస్తుంది. ఏకాగ్రత సెల్ఫ్ కంట్రోల్స్ కిల్స్ పెంచుకోవడం లోనూ చాలా బాగా ఉపయోగపడుతుంది. ఈ కరాటే వలన ఆందోళనను తగ్గించడంలో తోడ్పడు తుంది. కరాటే బాగా నేర్చుకుంటే ఆత్మగౌరవంకు సహాయపడుతుంది. ఈ కరాటే పిల్లలకు నేర్పించడానికి తల్లిదండ్రులు కూడా సిద్ధపడుతున్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ ఆరుముళ్ల పవన్ కొన్నేళ్లుగా పిల్లలకు వేసవిలో శిక్షణ ఇస్తున్నారు అలాగే వేసవికాలంలో కాకుండా సాధారణ రోజుల్లో కూడా శిక్షణ ఇస్తున్నాడు. ఇక్కడ శిక్షణ పొందిన వారు టోర్నమెంట్లో పాల్గొని ముందంజలో ఉన్నారు అని మా ప్రతినిధికి తెలిపారు . అలాగే జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని వివిధ రకాల బెల్టులను పథకాలను వారి నైపుణ్యంతో గెలుపొందారు. తన వద్ద 5 నుంచి 18 ఏళ్ల వయస్సు గల పిల్లలకు శిక్షణ పొందుతున్నారు అని తెలిపారు.

# రేషన్ కార్డులు పేదలకు వరం

**యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**



**జమ్మికుంట, జూలై15( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో, ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గార్ల చొరవతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమనేని పరుశురాం, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యం లో పేదలు సుభిక్షంగా ఉండాలనే ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందనీ, రేషన్ కార్డు పేదవారి ఆత్మగౌరవం అని అన్నారు. 10 యేళు ళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వాలన్న ఆలోచన మాత్రం చేయలేదనీ, మన ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం కోసం రేషన్ షాపుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నరన్నారు. కొత్తగా 5.6 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు అయినవనీ, 26 లక్షల మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులలో నమోదు చేసి, 3.10 కోట్లమందికి సన్నబియ్యం పంపిణీ జరుగుతుందనీ తెలిపారు. రైతులు సంతోషంగా ఉంటేనే ఇందిరమ్మ ఆత్మ సంతోషంగా ఉంటుందనీ, సోనియమ్మ కల నెరవేరుతుందనీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజాధనాన్ని దోచుకుందే తప్ప, పేదవారికి పట్టెడం అన్నం పెట్టాలన్న ఆలోచన మాత్రం చేయలేదన్నారు. ప్రజలంతా ఆశీర్వాదాలతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గొప్ప మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పాతకాల రమేష్, రేవంత్, మండల ఉపాధ్యక్షులు అరుణ్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు వొల్లాల రవి, యేబుషి అజయ్, యూత్ నాయకులు రాచపల్లి రాజు, ఏరెడ్డి సతీష్, జావిద్, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భాను, బండి పవన్, దీపక్, వెంకటేష్, అష్రఫ్, జాన్సన్, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికీ సన్మానం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 15:** తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ ు ం గ ళ వా ర ం



హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని మంత్రి కార్యాలయంలోరాష్ట్ర కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల గడ్డం వివేక్ రాష్ట్ర కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రుల్ని కలిసి పూల బోకే ఇచ్చి సన్మానించి శుభాకాంక్షలు చేశారు. ఈ సందర్భంగా దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహాయం అందిస్తానని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా నాయకులు బందెల శ్రీనివాస్ సంకటి రామ్మూర్తి పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలను సృష్టిస్తూ అధికారులను మోసం చేస్తున్న భూకబ్జాదారులు

**-ఆధారాలతో సహా కలెక్టర్ కి ఫిర్యాదు-మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య**




**జమ్మికుంట, జూలై 15 ( ప్రజాజ్యోతి ):** తప్పుడు పత్రాలు సృష్టిస్తూ అధికారులను మోసం చేస్తూ దొంగే దొంగ అన్నట్టుగా వ్యవహరిస్తున్న భూ కబ్జాదారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్యఅన్నారు .మంగళవారం జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ తనను మానసికంగా హింసిస్తున్నారని, ప్రజల్లో తనను ఒక తప్పుడు వ్యక్తిగా సూచిస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు .దళితుడైన తనను కొంతమంది కావాలని పని కట్టుకొని తనపై అసత్య ప్రచారానికి ఒడిగట్టారని తీవ్రంగా దుయ్యబట్టారు . కోరపల్లి గ్రామ చర్చి పాస్టర్ ఆకనపల్లి అనిల్, గీరబోయిన శ్రీనివాస్, పింగిలి రాకేష్, పింగిలి చక్రపాణి, కందికట్ల మధుసూదన్ లు కలిసి అనధికారంగా తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ అధికారులను మోసం చేస్తూ వాళ్ల అక్రమాలకు సహకరిస్తలేనని కొన్ని సంవత్సరాలుగా తనని రాజకీయంగా కొంతమంది గిట్టని వ్యక్తుల సహకారంతో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ భూభారతిలో తనపై ఫిర్యాదు చేశారని, రోడ్లపై బైఠాయిస్తూ తనని మానసికంగా హింసిస్తున్నారని వారి అక్రమాలకు సహకరించనందున వారు తనపై కక్ష కట్టారని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య తెలిపారు. వారి అక్రమాలకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని వాటిని ఉన్నతాధికారులు సమర్పిస్తానని ,వాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి దోషులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన పేర్కొన్నారు .తనపై తప్పుడు ప్రచారాలను కొనసాగిస్తున్నవారి అక్రమాలకు సంబంధించిన పూర్తి ఆధారాలతో కరీంనగర్ కలెక్టరేట్ నందు ప్రజావాణిలో ఫిర్యాదు చేశానని అయినా మీడియా ద్వారా తన బాధను తెలుపుతూ తనకున్యాయం చేయాలని బోయని సమ్మయ్య ఉన్నతాధికారులను కోరారు.

# ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు




**జమ్మికుంట, జూలై15( ప్రజాజ్యోతి ):** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో దూరవిద్యలో మొదటి సంవత్సరం లో బిఏ, బికాం, బీఎస్సీ కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రమేష్ తెలిపారు. దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారాఆగస్టు 13వ తేది లోపు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 7382929775 నెంబర్ సంప్రదించాలని సూచించారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం



**జమ్మికుంట, జూలై15( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో ని కృషి విజ్ఞాన కేంద్రం లోఅజీం ప్రేమ్ జీ వారి ఆర్థిక సహకారం తో రైతులకి ప్రకృతి వ్యవసాయం లో నైపుణ్యత శిక్షణ నిర్వహించారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే జీవామృతం, బీజమృతం, అగ్నిఅస్త్రం, పుల్లటి మజ్జిగ, నీమస్త్రం వంటి కషాయాలను పూర్తిస్థాయిలో తాయారు విధానం వివరించారు. భూమిలో అధిక రసాయనాల ఎరువులు వాడటం మూలంగా భూమిలో ఉన్న సూక్ష్మజీవులు నశించిపోతున్నాయి దీని మూలంగా నేల, మానవుని యొక్క ఆరోగ్యం దెబ్బతింటున్నది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకి భూమిలో ఉన్న అనేకమైన సూక్ష్మజీవులకి ఏ విధంగా మేలు చేస్తుందో వివరించారు. రసాయన ఎరువులకి బదులు ప్రకృతి వ్యవసాయంలో దొరికే ఘన ద్రవ జీవామృతాలు భూమికి ఎంతో మేలు చేస్తాయని అనేక రకాల పోషకాలు అందిస్తాయని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం పద్ధతులు పాటించవలసిందిగా రైతులకి శిక్షణలో భాగంగా తెలియజేశారు. సేద్య విభాగ శాస్త్రవేత్త జె.విజయ్ మాట్లాడుతూ...రానున్న రోజులలో ప్రతి ఒక్క గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించే విధంగా రైతన్నలు ముందుకు వచ్చే విధంగా ఉండాలని సూచించారు ప్రతి గ్రామంలో బయో రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేసి వాటి యొక్క ప్రాముఖ్యత ఆవశ్యకత ఈ బి ఆర్ సి సెంటర్లు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంటల సాగులో అనుసరించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కుమార్ గారు, కాషాయాల తయారీ గూర్చి బిఆర్సి ఇంచార్జ్ మురలీధర్, వై వెంకటేశ్వర్లు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారుగా 180 మంది రైతులు, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ స్టాఫ్, తాపేశ్వర్, రంజిత, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పొట్ట మీ అందాన్ని ఆరోగ్యాన్ని తెలియచేస్తుంది



**జగిత్యాల, జులై15,ప్రజాజ్యోతి**
ఆరోగ్యమే మహా భాగ్యం ఇది ముమ్మాటికీ నిజం మీరు ఎంత అందంగా వున్నా మీ పొట్ట మీదుస్తులను చీల్చుకుంటూ ముందుకొచ్చి నేనున్నానంటూ కనబడితే మీరెంత మంచి బట్టలు వేసుకున్న బంగారు నగలు ధరించిన ఎంత మేకప్ చేసుకున్న వేస్ట్ బుజ్జి పొట్ట నుండి బానపొట్ట వరకు మీ అందాన్ని చెడకొడుతుంది అంతే కాదు మితి మీరిన పొట్ట అనారోగ్యానికి గుర్తు కూడా సన్నని నడుము ఉండాలంటే పొట్టకూడ సన్నగా నాజూకుగా మీ దుస్తుల్లో ఇమిడిపోయి ఉండాలి అప్పుడే మీ అందం జనాలకు తెలుస్తుంది అందగాడు లేదా అందగత్తె గా మంచి పేరొస్తుంది గుర్తుకూచుకొండి మీ పొట్ట ఒక డస్ట్ బిన్ కాదు ఆకలేసిన వేయకపోయినా ఏదో పడుంటుందిలే అనుకుని కనబడిన ప్రతిదీ నోట్లో పడేసుకుంటే హద్దు అపు లేకుండా పెరిగిండి పొట్ట మాత్రమే తరువాత స్థానం పిరుదులదనుకొండి మీకు తెలుసా మీ శరీరంలోని ముఖ్యమ్మైన భాగాలన్నీ మీ పొట్టలోనే ఇమిడి వున్నాయని ఉదా :జీర్ణ కోసం లివర్ లాంటివి అ దుకే మీరు మీ పొట్టని కంట్రోల్ లో ఉంచాలి పొట్ట పెరగకుండా ఉండాలంటే వేళకి భోజనం చెయ్యాలి మితముగా కాఫీ టి లు లెక్కగ రోజుకి ఒకటి రెండు సార్లు అంతే షుగర్ వున్నవాళ్లు అసలు స్వీట్స్ జోలికి పోవద్దు లేని వాళ్లు కూడా మితముగా తినాలి తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని పిచ్చు యెక్కువగా వున్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి నూనె పదార్థాలు మాంసాహారం లిమిట్ గా తీసుకోవాలి

**పండ్లు బాగా తినాలి నీరు బాగా తాగాలి**

వాకింగ్ తప్పని సరి ఆహారం తిన్నాక ఒక పావుగంట రెస్ట్ తీసుకుని కనీసం ఇరవై నిమిషాలు నడిస్తే షుగర్ పెరిగే అవకాశం వుండదు. పొట్ట తగ్గించుకునే వ్యాయామాలు చెయ్యాలి పొట్టని ఇబ్బంది పెట్టే ఆహారం అసలు తీసుకోకూడదు శరీరం పై బాగాన రోజు స్నానం చేస్తూ ఎలా శుభ్రంగా వుంచుకుంటారో శరీరం లోపలి భాగాలనుకూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇంట్లో బావి వుంటే ఇంటికి ఎంతో ఉపయోగం కాని బాన పొట్ట శరీరానికి ఎంతో నష్టం

బి మల్లికార్జున దీక్షిత్ ఫ్యామిలీ కౌన్సిలర్ %డ% కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ , సెల్ 9133320425

# జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షులుగా దామరపల్లి జగ్గారెడ్డి



**కరీంనగర్ టౌన్,జులై 15 ,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షులుగా దామరపల్లి జగ్గారెడ్డిని నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి మంగళవారం హైదరాబాదులో రెడ్డి జాగృతి కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా దామరపల్లి జగ్గారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రెడ్డి వర్గాన్ని అభివృద్ధి చేయడానికి ముందు ఉంటానని ప్రతి రెడ్డికి ప్రభుత్వం నుంచి అంది పలాలు అందజేయడానికి దోహదపడతానని అన్నారు, వెనుకబడినవారిని ముందు ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి వ్యవస్థాపక సభ్యులు దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత అనుబంధానికి ప్రతీక కొమురయ్య దంపతులు

- అంబరాన్నంటిన షష్టిపూర్తి మహోత్సవ వేడుకలు
- భారీగా తరలివచ్చిన బంధుమిత్రులు
- కొమురయ్య గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి
- డిఆర్డిఏ సీసీ గోలి కొమురయ్య, బిఏఎం రామచంద్రయ్య, లెక్చరర్ విజయలక్ష్మి

**వరంగల్ సిటీ, జూలై 15 (ప్రజాజ్యోతి):**
ఎర్ర మరియా-కొమురయ్య దంపతులు ఆత్మీయత, అనుబంధానికి ప్రతీక అని డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కాజీపేట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ ఏ, రామచంద్రయ్య ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రంగసాయిపేట లెక్చరర్ బరుపట్ల విజయలక్ష్మిలు అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ నగరంలోని 17వ డివిజన్ కిలా వరంగల్ మండలం బొల్లికుంట పరిసర ప్రాంతమైన రామకృష్ణ పురంలో ఎర్ర మరియా కొమురయ్య పుణ్య దంపతుల షష్టిపూర్తి మహోత్సవ వేడుకలను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధ దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసుకున్నారు. మరియా-కొమురయ్య మనువలు మనవరాలులు మునిమనువలు ముని మనవరాలులు ఆహ్లాదకరమైన వాతావరణంలో డీజే చప్పులతో ఆటపాటలతో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెర్ప్ డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య తోపాటు ఎఫ్సి ఐబిఏఎం రామచంద్రయ్య గౌడ్ జూనియర్ లెక్చరర్ విజయలక్ష్మిలు మాట్లాడుతూ... కొమురయ్య చిన్నతనంలోనే తల్లిదండ్రులు కోల్పోవడంతో అక్కాచెల్లెలను



పెళ్లిలు చేయడమే కాకుండా తన కూతురులు, కుమారులతోపాటు అన్నదమ్ముల కుటుంబాలను కూడా చేరదీసి ప్రయోజకులను చేయుటకు ఎంతగానో కృషి చేసినట్టు తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే, నేడు మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు సంపూర్ణ సహకారంతో గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇప్పించి, ఇండ్లు నిర్మించుటకు ఎనలేని సేవలు కొమురయ్య చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ షష్టిపూర్తి మహోత్సవ వేడుకలకు డాన్ బాస్కో ఇన్స్టిట్యూట్ ఫాదర్ జైపాల్ రెడ్డి బొల్లికుంట మాజీ వార్డ్ మెంబర్ ఎర్ర రామచందర్ వివిధ ప్రభుత్వ ప్రవేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేత అరెస్ట్

## 125 గ్రాముల గంజాయి స్వాధీనం

**కొడిమ్యాల,జులై 15,(ప్రజాజ్యోతి):**




మండలంలో గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.ఎస్సై వివరాల ప్రకారం మండలంలోని అప్పారావుపేట గ్రామ శివారులో పూడూరు గ్రామానికి చెందిన మొట్టె రమేష్ అనే వ్యక్తిని తన సిబ్బందితో కలిసి పట్టుకొని విచారించగా అతని వద్ద 125 గ్రాముల గంజాయి లభించిందని, నిషేధిత గంజాయిని మహారాష్ట్రలోని నాగపూర్ పట్టణం నుండి కొనుగోలు చేసినట్లు విచారణలో తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉచిత చేప పిల్లలు వద్దు -నగదు ఇవ్వండి

**ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్**



**గణపురం ప్రజాజ్యోతి జులై 15:**ప్రతి సంవత్సరం ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ కాంట్రాక్టర్ల ద్వారా అందిస్తున్న సంగతి తెలిసిందే.. ప్రభుత్వం మత్స్యకారులకు లబ్ధిచేకూరె విధానంలో ఒక గొప్ప ప్రతిష్టత్మక నిర్ణయం తీసుకోని ఉచిత చేప పిల్లల పథకం ముందుకు పోతుంటే. దానిని కొందరు కాంట్రాకర్లు నాసి రకం నాణ్యతలో నిబంధనలు పాటించకుండా చేప పిల్లల సరఫరా చేస్తున్నారు. ఈ విషయంపై గత సంవత్సరం అసెంబ్లీ వేదికగా చాలా విమర్శలు వచ్చాయి.. అందుకని ఈ సారి ప్రభుత్వం మా మత్స్యకారుల పట్ల చొరవ చూపి ఉచిత చేప పిల్లల బదులు నేరుగా మా సహకార సంఘాలకు నగదు బదిలీ చేస్తే మంచి నాణ్యతతో కూడిన చేప పిల్లలను తెచ్చి పోసుకుంటామని ఆకుల సుభాష్ ముదిరాజ్ మత్స్యశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారిని ప్రభుత్వాన్ని కోరారు.

# మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించిన

**మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు**

**గణపురం ప్రజాజ్యోతి జులై15:**
చాతరాజు పల్లి గ్రామంలో మండల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు కావున వారి కుటుంబ సభ్యులు మండల కిష్టయ్య మండల సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మాజీ సర్పంచ్ చాతరాజు స్వప్న శ్రీధర్ మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ రుకియా అస్లాం వారి వెంట కామాటం ప్రభాకర్ రావు చాతరాజు భాస్కరరావు మంకు జగన్ మోహన్ రావు డాక్టర్ సంతోష్ హరిదాస్ పాల్గొన్నారు.

# వరుణుడి కరుణ కోసం

# గణపురం రైతుల కప్పతల్లి ఆటలు

**పుర వీధుల్లో పట్టాభిరాముని ఊరేగింపు**

**గ్రామదేవతలు పోచమ్మ తల్లి, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు**

**గణపురం ప్రజాజ్యోతి జులై 15:**



వర్షాలు కురవాలి వాన దేవుడా చెరువులు సమృద్ధిగా నిండాలి వాన దేవుడా అంటూ రైతులు కప్పతల్లి ఆటలు ఆడారు. వర్షాకాలం చివరి దశకు చేరుతున్నా జూలై మాసం కొనసాగుతున్నా వర్షాలు పడక నిరాశతో ఉన్న గణప సముద్రం సరస్సు ఆయకట్టు రైతులు మంగళవారం కప్పతల్లి ఆటలు ఆడారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయం నుండి సీతా, లక్ష్మణ సమేత పట్టాభిరాముడిని ఊరేగింపుతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం గ్రామ దేవతల పూజలు నిర్వహించి పురవీధుల గుండా కొనసాగిన కప్పతల్లి ఆట పోచమ్మ తల్లి దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా పడాలని రైతులు వరుణ దేవుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.